**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20 .10.2018.**

## <u>పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా భారీ రక్తదాన కార్యక్రమం</u>

అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విజయవాడ పోలీస్ శాఖ వారోత్సలను నిర్వహించడం జరుగుతోంది. వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు వకృత్వం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు, సాంస్కృతిక వాయిద్యాల ప్రదర్శన (పోలీస్ బ్యాండ్), ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాలు, మెడికల్ క్యాంపులు, అమరవీరుల కుటుంబాలను సందర్శించడం తదితర కార్యక్రమాలను చేపట్టిన విషయం విధితమే.

వారోత్సవాల్లో భాగంగా ది.20.10.18న విజయవాడ సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ సముదాయంలో విజయవాడ పోలీసు శాఖ భారీ స్వచ్ఛంద రక్తదాన శిభిరాన్ని నిర్వహించడం జరిగింది. స్వచ్ఛంద రక్తదాన శిభిరాన్ని నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి.హెచ్.ద్వారకా తిరుమలరావు గారు ప్రారంభించి కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. పోలీసులే కాకుండా సమాజంలో సామాన్య యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ..... అక్టోబర్ 21వ తేదీన జరుగబోయే పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పుస్కరించుకుని అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కొద్ది రోజులుగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈరోజు సుమారు 1000 మందితో భారీ రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, రక్త సేకరణకు 50 బెడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో పాటు సమాజంలో సామాన్య యువత ముందుకు వచ్చి రక్తదానం చేయడం జరిగిందన్నారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని పేర్కొంటూ రక్తం యొక్క ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ముఖ్యంగా ఆపదలో ఉన్న పేద వారికి ఉపయోగపడాలనే ఉద్ధేశ్యంతో సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ వారికి మరియు ప్రభుత్వ హాస్పటల్‌కు అందించడం జరుగుతుందన్నారు. అలాగే వారోత్సవాల్లో చివరిరోజైన ది.21.10.2018న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నందు విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ స్మృతి పరేడ్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. **ఈ రక్తదాన కార్యక్రమంలో 603 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.**

కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ గారితో పాటు అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా&ఆర్డర్ డిసిపి-1 శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్ మరియు ఇతర పోలీస్ అధికారులు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు సమాజంలో సాధరణ పౌరులను పోలీస్ కమీషనర్ గారు పలకరించి అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా&ఆర్డర్ డిసిపి-1 శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, డిసిపి శ్రీమతి ఉదయ రాణి, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ ఎల్.టి.చంద్రశేఖర్ మరియు పలువురు ఏడిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --